విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

శుక్రవారం 11, ఏప్రిల్ -2025 4 పేజీలు

ఇంటింటికి కావలి ఎమ్మెల్యే దగుమాటి

విశాలాంధ్ర-కావలి : కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి గురువారం కావలి పట్టణం 35వ వార్డు వైకుంఠపురమును సందర్శించారు. ఈ సమయంలో ఇద్దరు ఎస్టీ యానాది కులానికి చెందినవారు, వారికి ఇంకా ఆధార్ కార్డులు లేవని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే ఆదేశాలతో కావలి తాహాశీల్దార్ శ్రావణ్ కుమా ర్ ఆధార్ కార్డు ఎన్రోల్మెంట్ కొరకు కావలసిన డాక్యుమెంట్లను సిద్ధం చేసి అప్పటికప్పుడే ఆధార్ కార్డు కొరకు అప్లై చేయించారు. మండలంలో ఆధార్ కార్డు లేని ఎస్టీల కొరకు త్వరలో కావలి మండలంలో ఆధార్ క్యాంపు ఏర్పాటు చేయబోతున్నట్టు తెలిపారు.

విశాలాంధ్ర అభివృద్ధి కోసం కృషి చేయండి : జి.ఎం హరినాథ్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : రాష్ట్రంలో తిరుపతి ఎడిషన్ కు ఒక ప్రత్యేక స్థానం ఉందని మీ సహకారం విశాలాంధ్ర పత్రిక అభివృద్ధికి ఎంతో అవసరం అని విశాలాంధ్ర జనరల్ మేనేజర్ పి.హరినాథ్ రెడ్డి ఉద్ఘాటించారు. నెల్లూరులోని రెడ్ క్రాస్ సమావేశ మందిరంలో తిరుపతి ఎడిషన్ పరిధిలోని నెల్లూరు, చిత్తూరు, కడప, అన్నమయ్య, తిరుపతి జిల్లాల విలేకరుల ఆత్మీయ సమావేశం గురువారం జరిగింది. ఈ సందర్భంగా హరినాథరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం మారుతున్న కాలంలో అనుగుణంగా మన పత్రికను అభివృద్ధి చేసేందుకు సహకరిస్తున్న మీ విలేకరులకు విశాలాంధ్ర యాజమాన్యం తరఫున ప్రత్యేకంగా అభినందనలు అన్నారు. విశాలాంధ్ర పత్రికా రంగంలో నేడు వస్తున్న మార్పులతో అనుగుణంగా విశాలాంధ్ర ముందుకు తీసుకు వెళ్లాలంటే మీ అందరి సహకారం అవసరమని సమిష్టిగా కృషి చేద్దామని సూచించారు. విశాలాంధ్ర పత్రికను ఇతర పత్రికలతో పోటీపడే విధంగా అభివృద్ధి చేద్దామని తెలిపారు. నేడు మారుతున్న టెక్నాలజీకి కనుగుణంగా పత్రికలు మరింత ముందుకు తీసుకొచ్చేందుకు మీ అందరి కృషి ఎంతో అవసరమన్నారు. విశాలాంధ్ర వార్షికోత్సవానికి ప్రతి నియోజకవర్గంలోని అన్ని మండలాలలోని విలకరులు అంతా కూడా సమిష్టిగా కృషిచేసి ఆర్థికంగా విశాలాంధ్ర పరిపుష్టి చేసే విధంగా కృషి చేయాలి అన్నారు. అలాగే 2025 సంవత్సరం క్యాలెండర్ బకాయిలు కూడా చెల్లించడంలో రాష్ట్రంలో తిరుపతి ఎడిషన్ ముందంజలో ఉందని అభినందించారు. అదేవిధంగా సర్క్యులేషన్ విషయంలో కూడా ఉమ్మడి చిత్తూరు, నెల్లూరు, కడప జిల్లాలలో పత్రిక సక్రమంగా సద్వినియోగం అవుతుందని తెలిపారు. దాన్ని మీరంతా మరింత సర్క్యులేషన్ పెంచేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ కూన అజయ్ బాబు, తిరుపతి బ్రాంచ్ మేనేజర్ సుబ్బరాయుడు,కడప,అన్నమయ్య జిల్లాల బ్యూరో రామసుబ్బారెడ్డి, చిత్తూరు తిరుపతి బ్యూరో డాక్టర్ ప్రసాద్‌లు ప్రసంగించారు. ఈ సమావేశానికి నెల్లూరు బ్యూరో దయా శంకర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశాలాంధ్ర అభివృద్ధికి బ్యూరోలతో సహకరిస్తున్నటువంటి మండల, కార్పొరేషన్ పరిధిలోని విలేకరులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. 2025 సంవత్సరంలో క్యాలెండర్లో అత్యధికంగా బిజినెస్ చేసిన నెల్లూరు, కడప, తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య జిల్లాలలోని విలేకరులకు ప్రోత్సాహంగా సన్మానం సత్కారం చేయడమే కాక బహుమతులు కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి బ్రాంచ్ మేనేజర్ సుబ్బరాయుడు మాట్లాడుతూ నెల్లూరులో ఈ కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా నిర్వహించడమే కాక విచ్చేసినటువంటి విలేకరులకు మంచి విందుతో పాటు బహుమతులను అందజేసిన బ్యూరో దయాశంకర్‌కు అదేవిధంగా నెల్లూరు జిల్లా విశాలాంధ్ర విలేకరుల బృందానికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం నెల్లూరు జిల్లా విశాలాంధ్ర విలేకరుల తరపున జనరల్ మేనేజర్ హరినాథ్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ కూన అజయ్ బాబు, తిరుపతి బ్రాంచ్ మేనేజర్ సుబ్బరాయుడు, కడప బ్యూరో రామ సుబ్బారెడ్డి, తిరుపతి బ్యూరో డాక్టర్ ప్రసాద్, ఒంగోలు జిల్లా బ్యూరో సురేష్‌ను ఘనంగా సత్కరించారు.

నమ్మి ఓటేసిన ప్రజల సమస్యలు తీర్చడమే ధ్యేయం

విశాలాంధ్ర-కావలి : నమ్మి ఓటేసి తనను ఎమ్మెల్యే చేసిన ప్రజల సమస్యలు తీర్చడమే ధ్యేయమని కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా "సమస్య మీది పరిష్కారం నాది" అనే నినాదంతో "ఇంటింటికీ ఎమ్మెల్యే" అనే కార్యక్రమానికి గురువారం ఆయన శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా కావలి పట్టణంలోని 35 వ వార్డులో ఆయన పర్యటించారు. వార్డులోని ప్రతి వీధిలో పర్యటించిన ఆయన ప్రజల నుండి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అప్పటి కప్పుడు తీర్చగల సమస్యలను తక్షణమే పరిష్కరించారు. దెబ్బతిన్న రోడ్లకు మరమ్మత్తులను వెంటనే చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నీటికి ఇబ్బందులు పడుతున్న వార్డులోని ఒక ప్రాంతానికి రూ.23 లక్షలతో మంచినీటిని అందిస్తానని హామీ ఇచ్చారు. కొత్తగా చేపట్టవలసిన సిమెంట్ రోడ్లకు నిధులు మంజూరు చేయిస్తానని తెలిపారు. వీధిలో ఇబ్బందికరంగా ఉన్న విద్యుత్ స్థంబాలను మార్చమని ప్రజలు కోరగా, తక్షణం మార్పు నకు చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఇల్లు లేని వాళ్ళు, పెన్షన్ రాని వారి నుండి అర్జీలను స్వీకరించారు. ప్రతి సమస్యకు నిర్ణీత సమయంలోగా పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. ఎప్పుడో ఎన్నికలప్పుడు కనపడే నాయకులు, సంవత్సరం తిరగకముందే తమ కళ్ళ ముందు కనపడుతూ, తమ సమస్యలను తెలుసు కుంటూ వాటి పరిష్కార మార్గాలు తెలుపుతూ, ముందుకు వెళుతూ ఉంటే ప్రజల ఆనందానికి హద్దులు లేకుండా పోయాయి.. ఈ కార్యక్రమంలో కావలి ఆర్డీవో సన్నీ వంశీకృష్ణ, తహసీల్దార్ శ్రావణ్ కుమార్, మున్సిపల్ డిఈ సాయి రాం, వివిధ శాఖల అధికారులు, టీడీపీ పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, స్థానిక వార్డు నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు..

క్షేత్రస్థాయిలో రెవెన్యూ సమస్యలను సత్వరం పరిష్కరించాలి

నెల్లూరు జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశం

విశాలాంధ్ర నెల్లూరు జిల్లా బ్యూరో : క్షేత్రస్థాయిలో రెవెన్యూ అధికారులకు తలెత్తుతున్న రెవెన్యూ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ ఆనంద్ అన్నారు. గురువారం ఉదయం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో జాయింట్ కలెక్టర్ కె కార్తీక్, కందుకూరు సబ్ కలెక్టర్ శ్రీపూజ, డిఆర్వో ఉదయ భాస్కర్‌రావు, ఆర్డీవోలతో కలిసి రెవెన్యూ సమస్యలపై కలెక్టర్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో తహశీల్దార్లు, రెవెన్యూ సిబ్బందికి క్షేత్రస్థాయిలో తలెత్తుతున్న రెవెన్యూ సమస్యలపై కూలంకషంగా చర్చించారు. పలు పరి శ్రమలు, విద్యాసంస్థల ఏర్పాటుకు భూముల కేటాయింపు, ప్రైవేటు పట్టా భూములను నిషేధిత 22ఎ నుంచి తొలగించుట, రీసర్వే సమస్యలు, అభ్యంతరం లేని ప్రభుత్వ భూముల్లో నిర్మించుకున్న ఇళ్ల క్రమబద్ధీకరణ, వెబ్‌ల్యాండ్‌లో ఎదువుతున్న సాంకేతిక సమ స్యలు, అసైన్‌మెంటు భూముల కేటాయింపు, మ్యూటేషన్లు, పివోటి, ఇనాం యాక్ట్‌ల వర్తింపు, భూముల రిజిస్ట్రేషన్‌లో తలెత్తుతున్న సమస్యలు, చట్టపరంగా భూసమస్యల పరిష్కారంలో ఎదురవుతున్న పలు అంశాలను తహశీల్దార్లు, రెవెన్యూ అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. రెవెన్యూ అధికారులు సూచించిన ప్రతి సమస్యపై కలెక్టర్ ఆనంద్, జేసీ కార్తీక్ సుదీర్ఘంగా చర్చించి పరిష్కారానికి తగు సూచనలు చేశారు. చట్టపరంగా, సాంకేతికంగా ఎదురవు తున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో రెవెన్యూసమస్యలను రెవెన్యూ చట్టాలకు లోబడి పరిష్క రించాలని ఆదేశించారు. రెవెన్యూలో మ్యూటేషన్లు సక్రమంగా జరి గితే 99శాతం రెవెన్యూ సమస్యలు వచ్చే అవకాశం ఉండదన్నారు. తహశీల్దార్లు, రెవెన్యూ అధికారులందరూ రెవెన్యూ చట్టాలపై పూర్తిగా అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రతి సమస్యను సక్రమమైన పద్ధతిలో పరిష్కరించేందుకు దృష్టిపెట్టాలన్నారు. రెవెన్యూ సమస్యల పరిష్కారంలో చట్టపరంగా ఎదురయ్యే సమస్యలను తన దృష్టికి గాని, జేసీ దృష్టికి గాని తీసుకురావాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా సర్వేల్యాండ్ రికార్డుల ఎడి నాగశేఖర్, నెల్లూరు, కావలి, ఆత్మకూరు ఆర్డీవోలు అనూష, వంశీకృష్ణ, పావని, తహశీల్దార్లు, డిటిలు, ఆర్ఐలు, విఆర్వోలు పాల్గొన్నారు.

నెల్లూరులో తిరుపతి ఎడిషన్ పరిధిలోని విశాలాంధ్ర విలేకరుల సమావేశం దృశ్యమాలిక

వెపినాపి,కుల్లూరు సెక్టార్లలో పోషణ్ పక్వాడ్ - సిడిపిఓ

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు ఐసిడిఎస్ పరిధిలోని వేపినాపి సెక్టార్ పరిధిలోని తానంచర్ల గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో సేక్టార్ సూపర్ వైజర్ సౌజన్య ఆధ్వర్యంలో గర్భవతులకు, బాలింతలకు, తల్లులకు పోషణ్ పక్వాడ్ కార్యక్రమంపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సూపర్ వైజర్ సౌజన్య తెలియజేస్తూ సిడి పిఓ సునంద అదేశాలతో గర్భవతులు,బాలింతలు విలువ కలిగినపోషకాహారం తీసుకోవాలని, చిరు ధాన్యాలు ఐరన్ ప్రొటీన్, కాల్షియం ఉన్నటువంటి చిరుధాన్యాలు తీసుకోవాలన్నారు.డెలివరీ అయిన వేంటనే బిడ్డకు,ముర్రు పాలు తాగించాలని అవగాహన కల్పించినట్లు వెపినాపి సెక్టార్ సూపర్ వైజర్ సౌజన్య తెలిపారు. కుల్లూరు సేక్టార్ పరిధిలోని తోపు గుంట గ్రామంలోని అంన్వాడి కేంద్రంలో కుల్లూరు సేక్టర్ సూపర్ వైజర్ అనుపమాన రాజేశ్వరి అద్వర్యంలో ఈనెల 22 వరకు జరుగుతున్న పోషణ్ పక్వాడ్ పక్షోత్సవాలలో గురువారం తల్లులకు,గర్భవతులకు,బాలింతలకు, పోషక విలువలు గురించి,పిల్లల ఎదుగుదల గురించి తీసుకోవ లసిన జాగ్రత్తల గురించి సిడి పిఓ సునంద ఆదేశాలతో అవ గాహన కల్పించారు.బిడ్డ పుట్టిన వెంటనే అరగంట లోపు ముర్రు పాలు పట్టించాలన్నారు. అంగన్వాడి కేంద్రాలలో ఇచ్చె బాలమృతం బిడ్డకు తప్పని సరిగా తినిపించాలన్నారు. బిడ్డ అభివృద్ధి వేగమవుతుంది.గర్భవతులకు, బాలింతలకు సూచనలు చేశారు.

కిడ్నీ డయాలసిస్ పెషేంట్‌కు హ్యాపీ సేవా సంస్థ దాతృత్వం

విశాలాంధ్ర-కావలి :హ్యాపీ సేవా సంస్థ ఆధ్వర్యంలో కిడ్నీ డయాలసిస్ పెషేంట్‌కు అవసరమైన బెడ్‌ను వారి తమ్ముడు షేక్. మస్తాన్‌కు వెంగళరావు నగర్‌లోని ప్రసాద్ రావు దాత్రుత్వంతో వారి స్వగృహంలో అందజేశారు. ఈసందర్భంగా హ్యాపీ సేవా సంస్థ అధ్యక్షులు సయ్యద్. ఘనిబాషా మాట్లాడుతూ కలిగిరి మండలం వీర్నకల్లు గ్రామానికి చెందిన నిరుపేద షేక్. ఖాదర్ బాషా (52)సం "ఇటీవల రెండు కిడ్నీలు చెడిపోయి, డయాలసిస్ చేయుంచు కుంటూ, ఇంటి వద్దే విశ్రాంతి తీసుకొంటున్న సందర్భంగా పై విషయం మా సంస్థ దృష్టికి వచ్చిన నేపథ్యంలో బి. వి. రత్నమ్మ ఫౌండేషన్ అధ్యక్షులు విశ్రాంత లెక్చరర్ ఎం. వి. ఎన్. ప్రసాదరావు వెంటనే స్పందించిచారు. మంచి మనసుతో, మంచము, పరుపు, ఇతర సామాగ్రీ ఏర్పాటు చేసీ బాధితులకు అందించారు. హ్యాపీ సేవా సంస్థ గౌరవ అధ్యక్షులు షేక్. ఖాదర్ బాషా మాట్లాడుతూ ప్రార్ధించే పెదవులకన్నా -సాయం చేసే చేతులు మిన్న అని, ఇటువంటి మంచి కార్యక్రమాలలో హ్యాపీ సేవా సంస్థ అధ్యక్షులు ఘనిబాష ఎల్లవేళలా ముందుంటు, ఎంతోమంది పేద, బడుగు, బలహీన, వర్గాల వారికి మనసున్న దాతల సహకారంతో,సేవా భావం తో సహకారం అందిస్తున్నారని, బి. వి. రత్నమ్మ ఫౌండేషన్ అధ్యక్షులు ఎం.వి.ఎన్. ప్రసాద్ రావు హృదయ పూర్వక ధన్యవాదములు తెలుపుతున్నామని తెలిపారు.. ఈ కార్యక్రమంలో హ్యాపీ సేవా సంస్థ అధ్యక్షులు సయ్యద్. ఘనిబాషా, గౌరవ అధ్యక్షులు షేక్. ఖాదర్ బాషా, ఉపాధ్యక్షుడు విజయ్. దేవరకొండ, జాగో సేవా సంస్థ అధ్యక్షులు షేక్. జమీర్, రత్నమ్మ ఫౌండేషన్ అధ్యక్షులు ఎం. వి. ఎన్. ప్రసాద్ రావు తదితరులు ఉన్నారు.

విద్యార్థులు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలి

కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి

విశాలాంధ్ర-కావలి :విద్యార్థులు తల్లిదండ్రులకు, చదువు చెప్పిన గురువులకు, చదువుకున్న పాఠశాలకు కీర్తిప్రతిష్టలు తీసుకు వచ్చేలా అత్యున్నత శిఖరాలు అధిరోహించాలని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి అన్నారు. కావలి పట్టణం గాయత్రి నగర్‌లోని నలంద పాఠశాలలో గురువారం 35వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువు పై శ్రద్ధ పెట్టి ఇష్టంగా చదువుకోవాలని తెలిపారు. విద్యార్థి దశలో కష్టపడితే, తదుపరి జీవితం సుఖమయం అవుతుందని తెలిపారు. ఎంతమంది స్నేహి తులు ఉన్నా సరే, ఒక మంచి మిత్రుడిని సంపాదించుకోవాలని తెలిపారు. విద్య ఆవశ్యకత, గురువుల గొప్పతనాన్ని ఆయన వివరించారు.విద్యార్థులకు ఆశీస్సులను అందజేశారు. సాంస్కృతిక కార్యక్రమాలను ఎమ్మెల్యే తిలకించారు. పాఠశాల యాజమాన్యం ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరెస్పాండెంట్ మజహర్, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు, టీడీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ పౌష్టికాహార మహోత్సవాలు

విశాలాంధ్ర-గుడ్లూరు :ఉలవపాడు ప్రాజెక్టు పరిధిలో ఉన్న గుడ్లూరు 1 సెక్టారులోని పరకొండపాడు గ్రామ అంగన్వాడి కేంద్రంలో ఏడవ జాతీయ పౌష్టికాహార మహోత్సవాలను గుడ్లూరు వన్ సెక్టార్ సూపర్వైజర్ నాగలక్ష్మి, సిడిపిఓ అరుణ ఆదేశాల మేరకు అంగన్వాడి కార్యకర్త పద్మజ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ నాగలక్ష్మి మాట్లాడుతూ ఆరోగ్య భద్రతపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు .గర్భస్థ దశ నుండి మాతా శిశు సంరక్షణ పై శ్రద్ధ వహించడం. అలాగే పిల్లలలో నెలకొన్న పోషకాహార లోపల నివారణ, కమ్యూనిటీ ఆధారిత నిర్వహణ కార్యక్రమాలు. లబ్ధిదారులు స్వయంగా పోషణ ట్రాకర్లో పేర్లు నమోదు చేసుకునే విధానాలపై, గర్భిణీలు, బాలింతలు. తల్లులకు అవగాహన కల్పించారు. అలాగే ప్రతిరోజు చేపట్టే కార్యక్రమాల వివరాలను .పోషణ పక్వాడ్ డాష్ బోర్డులో అప్లోడ్ చేయాలన్నారు. అలాగే గర్భవతులు పిల్లలు తల్లులు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలన్నారు. పోషక విలువలు బరువు తక్కువ పిల్లలను గమనించి .వారి తల్లిదండ్రులకు పోషక ఆహారాన్ని ఎలాగ ఇవ్వాలో చెప్పాలన్నారు. అటువంటి పిల్లలను ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యతలు మన పై ఉన్నాయని సూపర్వైజర్ నాగలక్ష్మి అంగన్వాడీ కార్యకర్తలకు సూచించారు .ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్త పద్మజ .గ్రామసర్పంచ్ కోలకొండయ్య, అల్లంసుమతీ, ఏఎన్ఎం శ్రీలత,ఆశ వర్కర్. శేషమ్మ.,మహిళా పోలీసు కవిత,విఆర్ఓ మల్లికార్జున గర్భవతులు, బాలింతలు పిల్లల తల్లులు.. ప్రీస్కూల్ పిల్లలు హెల్పర్ రేష్మా పాల్గొన్నారు.

ఉదయగిరి ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈఓ

విశాలాంధ్ర-ఉదయగిరి :స్థానిక మండల పరిషత్ ప్రాథమిక (దళితవాడ) పాఠశాలను మండల విద్యాధికారి తోట శ్రీనివాసులు గురువారం తనిఖీ చేశారు. పాఠశాల తనిఖీలో భాగంగా ఎస్సె2 పరీక్షలను ఎంఈఓ పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వేసవి తీవ్ర దృశ్య ప్రతి పాఠశాలలో కుండను ఏర్పాటు చేసి విద్యార్థిని విద్యార్థులకు చల్లని తాగునీరు అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు మండలంలోని అంగన్వాడీ కేంద్రాలలో 5 సంవత్సరాలు నిండిన పిల్లల సమాచారం తీసుకొని ప్రభుత్వ పాఠశాలల్లోనే చేరే విధంగా 5వతరగతి పూర్తి చేసిన విద్యార్థులను ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోనే చేరే విధంగా చూడాలన్నారు. పరీక్షల అనంతరం 1వ తరగతి విద్యార్థులను 2వ తరగతిలో, 2వ తరగతి విద్యార్థులను 3వతరగతిలో 3వ తరగతి విద్యార్థులను 4వ తరగతిలో 4వ తరగతి విద్యార్థులను 5వ తరగతిలో ప్రమోట్ చేసి ఆ తరగతి గదులలో కూర్చుండే విధంగా ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు. పరీక్షల అనంతరం ఎన్రోల్మెంట్ డ్రైవ్ ప్రతి రోజు నిర్వహిస్తూ మీ పరిధిలోని 5 సంవత్సరాలు నిండిన ప్రతి విద్యార్థిని పాఠశాలలో చేరేవిధంగా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ షబ్బీర్ ఉపాధ్యాయ ఉపాధ్యాయినీలు పాల్గొన్నారు.

చిన్న గోపవరంలో చెత్త నుండి సంపద తయారుచేసే కేంద్రం పరిశీలన

విశాలాంధ్ర-కలువాయి:కలువాయ మండలం చిన్న గోపురం గ్రామపంచాయతీలో డిస్టిక్ వాటర్ శానిటేషన్ స్కీం కన్సల్టెంట్ ద్వారా గ్రామపంచాయతీ ఓడిఎఫ్ మోడల్ విలేజ్గా చేసేందుకు ఉన్న వసతులను గురువారం సమీక్షించారు. గ్రామంలో సిఎస్సి, లిక్విడ్ వేస్ట్ మేనేజ్మెంట్ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ చెత్త నుండి సంపద కేంద్రాన్ని సందర్శించారు, అనంతరం నూతనంగా నిర్మించుకోబోతున్న, నిర్మించుకున్న స్పెషల్ డ్రైవ్ టాయిలెట్లని సందర్శించరు, ఐహెచ్ఎల్ సర్వే యాప్ నందు పురోగతిని సమీక్షించారు. ఈ కార్యక్రమంలో మండల రిసోర్స్ కోఆర్డినేటర్ పార్లపల్లి సునీల్ గ్రామ పంచాయతీ కార్యదర్శి అనూష, ఇంజనీరింగ్ సహాయకులు ప్రాన్సిపాల్, పాల్గొన్నారు.

ప్రజల వెంటే నేను - బుర్రా

విశాలాంధ్ర - ఉలవపాడు : మండల పరిధిలోని కరేడు గ్రామానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కందుకూరు నియోజకవర్గ ఇన్చార్జ్ బుర్ర మధుసూదన్ యాదవ్ ఒక ప్రైవేటు కార్యక్రమానికి వచ్చిన సందర్భంగా 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు కలసి వినతి పత్రం సమర్పించారు. గ్రామానికి సంబంధించినటువంటి భూములను సోలార్ కంపెనీ వారికి, భారత్ పెట్రోలియం పరిశ్రమల వారికి కట్టబెట్టే విధంగా ఈనెల 25వ తేదీన జీవో జారీ చేసినందున 11,500 ఓట్లు కలిగిన అతి పెద్ద పంచాయతీ అయిన కరేడు గ్రామం చిన్న భిన్నమై ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురై భూములు కోల్పోయి పరిశ్రమల వలన పొల్యూషన్ ఏర్పడి రోగాలకు గురి అవుతారని ప్రజలు భయాందోళన చెందుతున్నారు. ఈ సందర్భంగా ప్రతిపక్ష పార్టీగా ప్రజా ఆందోళన కార్యక్రమంలో పాల్గొనాలని వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మధుసూదన్ యాదవ్ ప్రజల అభిప్రాయానికి

అనుగుణంగా తను వ్యవహరిస్తానని ప్రజల పక్షాన పోరాటానికి సిద్ధంగా ఉన్నానని మధుసూదన్ యాదవ్ తెలిపారని శ్రీనివాసులు తెలిపారు.

యాచవరం పౌష్టికాహార వారోత్సవం

విశాలాంధ్ర-మనుబోలు: మనుబోలు మండలం యాచవరం అంగన్వాడి కేంద్రంలో ఐసిడిఎస్ మనుబోలు సెక్టార్ సూపర్వైజర్ రవణమ్మ ఆధ్వర్యంలో గురువారం పౌష్టికాహార వారోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ రవణమ్మ మాట్లాడుతూ వెంకటాచలం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ విజయలక్ష్మి ఆదేశాల మేరకు 8వ తేదీ నుండి 22వ తేదీ వరకు ప్రతి అంగన్వాడి సెంటర్లో ప్రతిరోజు పోషకాహార పక్షోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పౌష్టికాహార పక్షోత్సవం పై అవగాహన కల్పించారు. ముఖ్యంగా గర్భవతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. రెండు సంవత్సరాల వరకు చాలా ముఖ్యమైన రోజులని సూచించారు. గర్భవతులు బాగా పోషకాహారం తీసుకుని కనీసం నాలుగు సార్లు వైద్య పరీక్షలు చేసుకోవాలని సూచించారు. అంగన్వాడి టీచర్లు కుడుముల సుజన, కోసూరు శ్రీలక్ష్మి, నిర్మల విజయమ్మ, లక్ష్మి గర్భవతులు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు

ఆదర్శ పాఠశాలలో పరీక్ష తేదీ మార్పు.. ప్రిన్సిపాల్ శ్రీవేంకటేశ్వర్

విశాలాంధ్ర-వలేటివారిపాలెం :మండలంలోని చుండి ఆదర్శ పాఠశాల (మోడల్ స్కూల్) 2025- 26 విద్యా సంవత్సరంలో ఆరవ తరగతిలోకి నిర్వహించబడే ప్రవేశ పరీక్ష ఈనెల 20వ తేదీ కాకుండా 21వ తేదీకి ప్రభుత్వ ఆదేశాల మేరకు మార్చబడినదని ప్రిన్సిపాల్ శ్రీవేంకటేశ్వర్ గురువారం తెలిపారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఈనెల 21వ తేదీ ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు నిర్వహించబడే ప్రవేశపరీక్షకు హాజరుకావాలని తెలిపారు. విద్యా ర్థులు తమ హాల్ టికెట్స్ నుడబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ. సీఎస్ఈ. ఏపీ. జీఓవి. ఇన్ ద్వారా గాని డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ. ఏపీఎంఎస్. ఏపీసీ ఎఫ్ ఎస్ ఎస్. ఇన్ వెబ్సైట్స్ నుండి పొందవచ్చు అని ని తెలిపారు. కావున తల్లిదండ్రుల మరియు విద్యార్థులు గమనించాలనికోరారు.

గ్యాస్ ధర తగ్గించాలని నిరసన

విశాలాంధ్ర -మనుబోలు: మండల కేంద్రంలోని తాహసిల్దార్ కార్యాలయం వద్ద గురువారం సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపట్టారు. సిపిఎం మండల కార్యదర్శి దేవదానం మీడియాతో మాట్లాడుతూ పెరిగిన గ్యాస్,పెట్రోల్ డీజిల్ ధరలను తగ్గించాలని కేంద్ర రాష్ట్ర కూటమి ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. అసలే పేదోడి బతుకు డోలాయమానంలో ఉంటే గ్యాస్ ధర పెంచి మరింత ఫారం పెంచారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ వ్యవసాయానికి ప్రైవేటీకరణ చేసి ఆదాని అంబానీలకు కట్టబెడుతుందని విమర్శించారు. పేదల పై పడిన భారాన్ని వెంటనే తగ్గించాలని లేదంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సంఘం బిసి భాస్కర్, డివైఎఫ్ఐ శరత్ మునెమ్మ, వెంకటేశ్వర్లు ,తదితరులు పాల్గొన్నారు. అనంతరం తాహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు.

రాపూరు ఆర్టీసి డిపోలో ఎన్ఎంయుప గెట్ మీటింగ్

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు ఆర్టీసి నేషనల్ మజ్దూర్ యూనియన్ గెట్ మీటింగ్ నిర్వహించింది. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈనెల 10, 11వ తేదీలలో గురువారం రాపూరు డిపోలో ఎన్ఎంయుప నాయకులు టి.భాస్కర్ రావు.ఎస్ కె.నిస్సార్ అహ్మద్, గ్యారేజి ప్రెసిడెంట్ వి. హరిబాబు ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగా భాస్కర్ రావు మాట్లాడుతూ ఏపిపిటిడి ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్క రించాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో రాష్ట్ర కమిటి పులుపునిచ్చిన అందరు సిద్ధంగా ఉండాలని తెలియజేసారు. ఎస్ కె. నిస్సార్ మాట్లాడుతూ మా న్యాయ మైన డిమాడ్స్ వెంటనే పరిష్కారం చెయ్యాలని కోరారు. ఈ మీటింగ్లో ఉద్యోగుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బీసీ కాలని అంగన్వాడి కేంద్రంలో పోషణ్ పక్వాడ్

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు బిసి కాలనీలో పోషణ్ పక్వాడ్ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించినట్లు సేక్టార్ సూపర్ వైజర్ల రాధిక తెలిపారు. ఈ నెల 22 వ తేది వరకు అంగన్వాడి కేంద్రలలో సిడిపిఓ సునంద అదేశాలతో పోషణ్ పక్వాడ్ కార్రక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఆహార వైవిధ్యం గురించి,అనుబంధం పోషకా హారం పై గర్భవతులకు, బాలింతలకు, వ్యక్తిగత పరిశుభ్రత గురించి అవగాహన చేస్తున్నామన్నారు. మొదటి 6 నెలలు వరకు తల్లి పాలు గురించి,తల్లి పాలు ఇవ్వడం వలన కలుగు ప్రయేజనాలు వివరించామన్నారు.ఈ కార్యక్రమంలో ఏడబ్లూడబ్లూ ఎస్.కె.మెహతాజ్, గర్భవతులు, బాలింతలు,తల్లులు పాల్గొన్నారు.

పెంచలకోన క్షేత్రంలో నవ కలశ స్నపన తిరుమంజనం

విశాలాంధ్ర-రాపూరు: మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోన క్షేత్రంలో శ్రీ పెనుశిల క్ష్మీనరసింహ స్వామికి వార్షిక వసంతోత్సవాలలో భాగంగా రెండ వరోజు గురువారం ఉదయం నవక లశ స్నపన తిరుమంజనం నిర్వహించారు. సాయంత్రం శేషవాహనంపై స్వామి మాడ వీధులలో విహరిస్తూ భక్తులకు దర్శన మిచ్చారు భక్తులు నేత్రానందంగా స్వామిని దర్శించుకున్నారు.

పాఠశాలకు గ్రీన్ బోర్డ్స్, కలర్ ప్రింటర్, ఫ్యాన్స్ అందజేత

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: కొండాయపాళెంలోని నగర పాలక ప్రాథమిక పాఠశాలకు భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్, కృష్ణపట్నం హైదరాబాద్ పైప్ లైన్ ప్రాజెక్టు వారు గ్రీన్ బోర్డ్స్, కలర్ ప్రింటర్, ఫ్యాన్స్, కుర్చీలు అందజేశారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ లీడర్ ఉమా రాణి మాట్లాడుతూ మా ద్వారా ఈ పాఠశాలకు కావలసిన వాటిని ఇవ్వడం చాలా ఆనందంగా ఉంది. ఎందుకంటే ఈ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యం. భాస్కర్ రావు దివ్యాంగుడైన పాఠశాల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తున్నారని అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మేనేజర్ ప్రమోద్ కృష్ణణ్, మేనేజర్ నరసింహారావు, అసిస్టెంట్ మేనేజర్ బీమ్లా నాయక్, ఉపాధ్యాయులు హరీష్, కిరణ్, సోమేశ్వరరావు పాల్గొన్నారు.

పోషకాహారంతో గర్భిణీ స్త్రీలకు ఎంతో మేలు

విశాలాంధ్ర-వలేటివారిపాలెం : ప్రతి గర్భిణీ స్త్రీ వెయ్యి రోజుల పాటు ఆరోగ్యం పై పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని అంగన్వాడీ సూపర్వైజర్ సునీత అన్నారు. గురువారం వలేటివారిపాలెం మండలంలో సీడీపీఓ శర్మిష్ట సూచనల మేరకు సూపర్వైజర్ సునీత ఆధ్వర్యంలో 7వ పౌష్టికాహార పక్షోత్సవాలువలేటివారపాలెం, పోలినేని పాలెం అంగన్వాడీ కేంద్రాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆహార వైవిద్యం కేవలం తల్లిపాలు ఇవ్వడం, గర్భవతులు, బాలింతలకు అనుబంధ పోషకాహర పద్దతులపై కౌన్సిలింగ్, మొదటి 6 నెలలు తల్లిపాలు ఇవ్వవలసిన ప్రాముఖ్యతపై అవగాహన కల్పించటం జరిగింది.అనంతరం ర్యాలీ నిర్వహించటం జరిగినది ఈ కార్యక్రమం లో సూపర్వైజర్ కె.సునీత, అంగన్వాడీ కార్యకర్తలు లక్ష్మమ్మ, అనురాధ, సంపూర్ణ కృష్ణకుమారి, అరుణ, ఆయాలు మల్లేశ్వరి గ్రామస్థులు పాల్గొన్నారు.

యానాదులకు ఆధార్‌కార్డు ఇవ్వకపోవడం అన్యాయం : ఎస్.మల్లి

విశాలాంధ్ర-కావలి : యానాదులకు ఆదార్‌కార్డు ఇవ్వకపోవడం అన్యాయమని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్. మల్లి పేర్కొన్నారు.గురువారం దళిత సంఘర్షణ సమితి ఆధ్వర్యంలో కావలి తహశీల్దార్ శ్రావణ్ కుమార్‌ను కలిసి ఆదార్ కార్డుల సమస్యపై వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి మాట్లా డుతూ కావలి డివిజన్‌లో దాదాపు 500 మందికిపైగా యానాదులకు ఆదార్‌కార్డు లేక సంక్షేమ పథకాలు లేక ప్రభుత్వం నుండి వచ్చే బియ్యం, పెన్షన్‌లు చాలా వరకు యానాదులకు రావడం లేదని తెలిపారు. గ్రామానికి 10మందికి చొప్పున ఆదార్ లేకుండా పోయిందని తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు తహశీల్దార్ శ్రావణ్‌కుమార్ దృష్టికి తీసుకొని రాగా తక్షణమే యానాదుల ఇళ్ళకు తిరిగి సూచించిన పేర్లతో నమోదు చేసి తక్షణమే యానాదులకు ఆదార్‌కార్డులు ఇస్తామని తెలిపారు. శుక్రవారం నుండి ఆదార్ కార్డులు లేని వారిని తీసుకొని వస్తే ప్రత్యేక డ్రైవ్ కింద అందరికి ఆదార్‌కార్డులు వచ్చే విధంగా ప్రయత్నిస్తామని సంక్షేమ పథకాలు వచ్చేందుకు కృషిచేస్తామని తెలిపారు. యానాదులతో పాటు జెడ్డా వాసు, జరుగుమల్లి విజయరత్నం, జె శ్రీనివాసులు, పాల్గొన్నారు.

ఏఎంసీ చైర్మన్‌గా గాలి ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర-మనుబోలు:పిడూరు పాలెం టిడిపి నేత గాలి రామ కృష్ణారెడ్డి నేడు అతిరథ మహారథుల మధ్య ఏఎంసీ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. టిడిపి ఆవిర్భావం నుండి రాజకీయాలు గాలి దూసుకెళ్లినందుకే గాలికు సముచిత స్థానం లభించిందని చెప్పవచ్చు, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి తో కలిసి టిడిపి ఆవిర్భావం నుండి సోమిరెడ్డి తో కలిసి ఏఎంసీ చైర్మన్ గాలి రామకృష్ణారెడ్డి రాజకీయాలు చేస్తున్నారు. మనుబోలు మండల అధ్యక్షునిగా నిత్యం సోమిరెడ్డి కుడి భుజంలా రాజకీయాలు చేస్తూ మండల వ్యాప్తంగా మంచి పేరు తీసుకొచ్చారు. టీడీపీ కీ మండలంలో వెన్నుముకగా నిలిచి పార్టీ కష్టనష్టాల్లో ప్రతిపక్షంలో ఎన్నో పోరాటాలు చేశారు. అదేవిధంగా అధికార పక్షంలో ఉన్నప్పుడు అభివృద్ధి సంక్షేమం గురించి ఆలోచిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తూ వస్తున్నారు .సోమిరెడ్డి ఆదేశాలను పూజా తప్పకుండా పాటిస్తూ గత నలభై ఏళ్లుగా పార్టీకు సేవలందిస్తున్న గాలి రామకృష్ణారెడ్డికి ఎమ్మెల్యే సోమిరెడ్డి ఏఎంసీ చైర్మన్ పదవిని కట్టబెట్టారు. నేడు ఏఎంసి చైర్మన్గా ప్రమాణ స్వీకారం చేయబోతున్న గాలి రామకృష్ణ రెడ్డి కు ఆశీర్వదించేందుకు మండల వ్యాప్తంగా పెద్ద ఎత్తున టిడిపి శ్రేణులు సిద్ధమవుతున్నాయి. మనుబోలు మండలంలో సోమిరెడ్డి నమ్మిన బంటుగా గాలి అంచలంచలుగా ఎదుగుతూ తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. పార్టీలకతీతంగా ఆయనకు అభినందనల వెల్లువలో ముంచెత్తుతున్నారు. జిల్లావ్యాప్తంగా టిడిపి నాయకులు అతిరథ మహారథుల మధ్య ప్రమాణ స్వీకార కార్యక్రమం కనీవినీ ఎరుగని రీతిలో చేయనున్నారు. ప్రమాణ స్వీకారానికి పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికేందుకు ఫ్లెక్సీలు బోర్డింగులు లైటింగ్ తో సిద్ధమవుతున్నారు. ఈ సందర్భంగా గాలి మాట్లాడుతూ తనపై నమ్మకంతో పదవి కట్ట పెట్టిన ఎమ్మెల్యే సోమిరెడ్డికి ధన్యవాదాలు తెలుపుతూ పదవికి వన్నె తెచ్చే విధంగా నడుచుకుంటానని అన్నారు.తాను రాజకీయాల్లో వచ్చినప్పటి నుండి తనకు అన్నివేళ సహకరిస్తూ వచ్చిన మా ఎమ్మెల్యే సోమిరెడ్డి కు రుణపడి ఉంటానని అన్నారు.

అంబేద్కర్ జయంతి స్మృతులలో స్కందపురి విలేకరుల సంఘం

విశాలాంధ్ర-కందుకూరు : బహు జనోద్యమనేత స్వర్గీయ కట్టా. వెంకటనారాయణ స్మృతులలో ధర్మపత్ని కట్టా వెంకట సుచరిత ఉద్యమ స్ఫూర్తితో నడుస్తున్న నివాళుల కార్యక్రమంలో10వ స్కందపురి విలేకరుల సంఘం -కందుకూరు, జై భీమా రావు భారత్ పార్టీ ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. భారతరత్న, అంబేద్కర్ విగ్రహానికి ఏప్రిల్ 1నుండి 13వ తారీకు వరకు జరుగుతున్న నివాళులు అర్పించు కార్యక్రమం ఏఏడి అసోసియేషన్, జాషువా సాహిత్య సాంస్కృతిక సంస్థ, దమ్మచక్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో 4సంవత్సరాల నుండి జరుగుతున్నాయి. అందులో భాగంగా 9వ రోజు కందుకూరు స్కందపురి విలేకరుల సంఘం, జై భీమ్ భారత్ పార్టీ ప్రకాశం జిల్లా ఆద్వర్యంలో ఉదయం 8:00 గంటలకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో స్కందపురి విలేకరుల సంగమ్ అధ్యక్షులు ఉప్పుటూరి మాధవరావు,జై భీమ్ భారత్ పార్టీ ప్రకాశం జిల్లా అధ్యక్షులు కందిపాటి కృష్ణారావు,టీవీ 5 రిపోర్టర్ మహేంద్ర, అక్షర శకం, రిపోర్టర్ కోటేశ్వరరావు, సామాజిక వేత్త రేనమాల అయ్యన్న పాల్గొని విశ్వజ్ఞాన సూర్యుడు అంబేద్కర్ విగ్రహానికి ఘన నివాళులర్పించారు. ఏఏడి అసోసియేషన్ గౌరవా ధ్యక్షులు గేరా చిరంజీవి,అసోసియేషన్ ఉపాధ్యక్షులు చనమాల. కోటేశ్వరరావు, జాషువా సాహిత్య సాంస్కృతిక సంస్థ అధ్యక్షులు ముప్పవరపు కిషోర్,బహుజన నాయకులు, న్యాయవాది దార మాధవరావు దమ్మచక్ర ఫౌండేషన్ అధ్యక్షులు ఉపాసక గాండ్ల హరిప్రసాద్, అంబేద్కర్ వాది మేడబలిమి పుష్ప రాజ్ తదితరులు పాల్గొన్నారు.

చీపినాపి ఎస్‌టి అంగన్వాడి కేంద్రంలో పోషణ్ పక్వాడ్

విశాలాంధ్ర-కలువాయి: కలువాయి మండలంలోని చీపినాపి ఎస్‌టి కాలనిలోని అంగన్వాడీ కేంద్రంలో గురువారం పోషణ్ పక్వాడ్ కార్యక్రమం సేక్టర్ సూపర్ వైజర్ ఎం.పద్మా అద్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా సిడిపిఓ సునంద మాట్లాడుతూ ఈ నెల 22 వరకు జరుగు పోషణ్ పక్వాడ్ పక్షోత్సవాలలో సిడి పిఓ సునంద ప్రత్యక్ష పర్యేక్షణలో తల్లులకు, గర్భవతులకు, బాలింతలకు అవగాహన కార్యక్రమంలో గర్భవతులు బాలింతలు తీసుకోవ లసిన ఆహా రంలోని వైవిధ్యంఎటువంటి పోషకాహారం తీసుకోవాలి.చిరు ధాన్యాలు ఐరన్ ప్రోటీన్ క్యాల్షియం ఉన్నటు వంటి ఆహారం చిరుధాన్యాలు గర్భవతులు తప్ప నిసరిగా తీసుకోవాలన్నారు. అలాగే డెలివరీ అయిన వెంటనే బిడ్డకు ముర్రు పాలు తాగించాలని, ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు బిడ్డకు పట్టించలని, ఆరు నెలల తర్వా త బిడ్డకు అనుబంధం ఇవ్వాలన్నారు. అంగ న్వాడీ కేంద్రంలో ఇచ్చే బాలామృతం ప్రతి బిడ్డకు తప్పనిసరిగా పెట్టాలని బిడ్డ బరువు ప్రతినెల పెరుగుతారని దీని వల్ల బిడ్డ మెదడు అభివృద్ధి చాలా వేగంగా జరుగుతుంది. బిడ్డ ఆరో గ్యకరంగా చురుకుగా ఉంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిడిపిఓ జి.సునంద సూపర్వైజర్ ఎం పద్మ,స్కూల్ హెచ్ఎం హరిబాబు, సెక్రెటరీ శివ నాగేంద్ర పాల్గొన్నారు.

గిరిజనుల సమస్యలను పరిష్కరిస్తాం

విశాలాంధ్ర - ముత్తుకూరు : శ్రీకాంత్ గిరిజన కాలనీలోని గిరిజనుల సమస్యలను పరిష్కరిస్తామని జనసేన సర్వేపల్లి నియోజకవర్గం సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు తెలిపారు. గురువారం వెంకటాచలం మండలం శ్రీకాంత్ కాలనీలోని గిరిజన కాలనీలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనులకు సంబంధించి ఆధార్ కార్డులు రేషన్ కార్డులు ఉన్నాయా లేవా,అనేటువంటి విషయాన్ని కనుక్కోవడం కోసం రావడం జరిగిందన్నారు.అందులో భాగంగా స్థానికంగా ఉన్నటువంటి గిరిజనులు ప్రధాన సమస్యలను రెండు సమస్యలను మా దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. అందులోఒకటో తరగతి నుంచి 5వ తరగతి వరకు చదువుకునేటువంటి ఎలిమెంటరీ స్కూలు భవనం పెచ్చులు ఊడిపోవడం జరుగుతోందని,దానికి సంబంధించి ఇంజనీర్ ద్వారా పరిశీలించి కొత్త భవనం కట్టించడమా లేదంటే ఈ భవనాన్ని మరమ్మత్తులు చేయడం అనే విషయాన్ని తెలియజేయడం జరిగిందన్నారు. దీంతో పాటు అంగన్వాడి భవనం శిథిలావస్థలో ఉందని, ప్రస్తుతం రెండవ భవనంలో కొనసాగిస్తున్నారన్నారు.కాబట్టి అంగన్వాడి స్కూల్ కూడా నిర్మాణం చేసి ఇవ్వాలని చెప్పి చెప్పడం జరిగిందన్నారు.ఈ రెండు విష యాలను కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి కూటమిలో భాగంగా గిరిజనుల యొక్క ప్రధాన సమస్యలలో విద్య అనేది చాలా ప్రధానమైనది కాబట్టి ఈ రెండు విషయాలను కూడా త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. స్థానిక శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి దృష్టికి కూడా తీసుకువెళ్లి ఈ రెండు భవనాలు నిర్మాణం కోసం మా వంతు మీ కృషి చేస్తామని చెప్పి వాళ్లకి హామీ ఇచ్చామన్నారు. ఇదేవిధంగా గిరిజన కాలనీలో గిరిజనుల యొక్క సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించడానికి కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. మనస్ఫూర్తిగా తెలియజేస్తూ మా అధినేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఏదైతే మారుమూల వున్న గిరిజనుల యొక్క సమస్యలను పరిష్క రిస్తున్నారో అదే విధంగా మేము కూడా ఈ సర్వేపల్లి నియోజకవర్గంలోని 117 పంచాయతీల్లో గిరిజన కాలనీలు తిరిగి అక్కడ ప్రజల యొక్క సమస్యలను ఒక్కొక్కటి ఒక్కటి పరిష్కరించుకుంటూ ఈ సర్వేపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తామని చెప్పి మనస్ఫూర్తిగా తెలియజేస్తున్నామన్నారు.ఈ కార్య క్రమంలో మహిళా అధ్యక్షురాలు గుమినేని వాణి భవాని నాయుడు, పినిశెట్టి మహేష్, మండల కార్యదర్శి సందూరి శ్రీహరి, మణి,స్థానిక గిరిజన నేతలు పాల్గొన్నారు.

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన ఎంఈఓ గోవిందయ్య

విశాలాంధ్ర- వలేటివారిపాలెం : మండలంలోని శాఖవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను మండల విద్యాశాఖ అధికారి బండి గోవిందయ్య గురువారం సందర్శించారు.ఈ సందర్భంగా ఎన్రోల్మెంట్ డ్రైవ్ చేయాలని, అలాగే పాఠశాల విద్య అభివృద్ధికి అనేక సలహాలను, సూచనలను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సిహెచ్ చిన్నయ్య, పాఠశాల టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.